శ్రీరస్తు శుభమస్తు



# సాయి సచ్చరిత్ర

## (బుధవారం పారాయణ)

**ద్విపద పాఠ్యము :**

**రచన :**

**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**
M.Tech



## ఏడవ అధ్యాయము

### ప్రార్థన

కం॥ సాయము చేయుట యందున
సాయీ నీకెవరు సాటిజగముల వెదుకన్
సాయీ దిక్కువు నీవై
సాయంబేకాదుమాకు శాంతినినిమ్మా

## సబ్‌కా మాలిక్ ఏక్‌హీహై

పుట్టుక తెలియదు ఉనికి తెలియదు
ఎట్టిబంధువులేడు ఏ శత్రువైన

బాలయోగిగ ఊడిపడెను ఆతండు
తలకాచి రోగాలు తగ్గించెనతడు

పిచ్చివాడనుకొని వెక్కిరించారు
బిచ్చమెత్తుట చూచి వెగటు నొందారు



శాకహారతడనన్ సాధ్యంబుకాదు
చేకొను మాంసము చిత్రంబుగాను

ఇల్లువాకిలి లేవు ఇచ్ఛలు లేవు
ఇల్లాలు లేనట్టి ఈశ్వరుండితడు

ఆ మహాల్సాపతి ఆనాడు పిలువ
నామంబు ఆసాయినాధుండు పొందె

స్థిరవాసమేర్పడె షిర్డిలో నిలిచె
గురుపూజలందెను గొల్చిరెల్లరును

తమవాడు అనినారు తాము హిందువులు
తమ ఫకీరన్నారు తాము ముస్లిములు

ఆ మహాల్సాపతి నడ్డుకొన్నారు
తామంత కలిసారు తన్నారు వాని



వానికేమియు కాదు బాబా 'అరచిరి'
కనుగొనినారంత గాయాలు అపుడు

సాయివీపున 'తట్లు' చక్కగా కనిరి
ఆయన మన బాధనందు శంకేల

మనయందె లోపము మనభక్తిలోటు
'మనసులస్థిరములు మాటలు మెండు'

'ధుని' వెలిగించిరి తోలశంకలను
పూని తులసినుంచి పూజించినారు

వేషమేమొ 'ఫకీరు' విడిది మసీదు
భాష ముస్లింలది బందువందరికి

కొన్నాళ్ళు గడచెను గురువీతడంచు
అన్నారు చివరకు ఆ సాయినంత

పల్లకీ గుర్రము బాబాకు గూర్చి
ఎల్లరు రధమును ఏనుగంబారి

బాబాకు కుదిరించి బహు విధంబులుగ
బాబాను కొలిచారు భక్తులందరును

హారతులిచ్చినా ఆనందమౌన
నిరసించి తిట్టినా నేరమెంచదుగ

సాయి తొల్దొత్తలో సాఠెవాడందు
'సాయిదర్బారు'ను జరిపేటివారు

7.5

అటుపైన 'దీక్షితు' అనువకీలొకడు
బాటసాయిది పట్టి బాబాను కొలిచె

షిరిడిలో గడుపగా జీవితంబంత
కోరెను 'వాడా'ను కూర్చె దానికని

పందొంది వందల పదిలోనె పూని
అందంగ దీక్షితు ఆ'వాడ' గట్టె

భక్తులు నివసించ బాబాను చూడ
భక్తితో దీక్షితు పనిచె'వాడాను'

7.6

కోటీశ్వరుడు 'బుట్టి' కూర్చెను తానె
మేటి భవనమును మిక్కిలి భక్తి

బాబా అనుమతిని బడసి నిర్మించె
'నాబస ఇది' అని నాధుడన్నారు

మనమంత సుఖముగా మనెద మిందుననె
అని జెప్పిరాసాయి ఆనందపడుచు

గోపాలకృష్ణుని కూర్పవిగ్రహము
తాపూని బాబాను దయవేడె 'బుట్టి'

అంగీకరించారు అందుకు సాయి
పొంగుచు భవనము ఒనగూడ్చినాడు

7.7

కాలమునాపగ కాదు ఏరికిని
'కాలుడు ఆగునా' కన్నీరు బెట్ట

**సీమోల్లంఘన చెప్పెను ముందె**

విజయదశమినాడు విధిగ షిర్డీలొ
ప్రజలంత చేతురు పండుగ తాము

'సీమ ఉల్లంఘన' చేతురు ప్రజలు
గ్రామాన గుమిగూడి కలుగ సంబరము

ఒకనాడు ఆరోజు ఉన్నట్టు యుండి
ఆ 'కఫని'ని చింపి అరచుచూ సాయి

7.8

'లంగోటి' చించుచు రభస చేశారు.
కంగారు భయముల ఘనభక్తులంత

హడిలిపోయిరి చేయునది ఏమిలేక
గడగడా వణికిరి కని దిగంబరుని

భాగోజి దుస్తులు బాబాకు కట్టి
**తగునా ఇదంతయూ దయజూపుమయ్య**

**పండుగ వేళలో భయభ్రాంతులైరి**
**అండనీవని గొల్చు అందరీవేళ**

**'సీమ ఉల్లంఘన' చేయు ఈవేళ**
**ఏమయ్య దైవమా ఇట్లు చేసెదవు**

7.9

**ఈమాట వినిసాయి ఇక్కడే జరుగు**
**'సీమ ఉల్లంఘన' షిర్డిలో అనిరి**

ఆరోజు ఎవరికి అర్థంబు గాక
కరుణగల్గెను చాలు కడతేరినాము

అనిమొక్కి బాబాకు ఆనందపడిరి
కనుకనే భక్తులన్ కమ్మును మాయ

'ఇటుక' నొక్కటి సాయి ఇష్టంబుతోడి
దిటవైన ఒత్తుగా దీర్చి కూర్చొనును

పగులగ అదికూడ బాధతో అనిరి
**భోగ భాగ్యంబయి ఉన్నదీ ఇటుక**

7.10

**దానితోనేనిక తీరింది ఋణము**
అనిసాయి తెలిపిరి అవసాన దశను

మర్మ భాషణములు మనబోంట్లకెపుడు
మర్మంబె తెలియదు మన్నైనగాని

## మరణం మార్పిడి

జబ్బుతో శ్రీరామచంద్ర పాటీలు
నిబ్బరం గోల్పోయి నీరసించాడు

ప్రాణాలపై ఆశవదిలి పెట్టాడు
గణియించుచుండెను కల్గు రోజులను

7.11

బాబా అతని జూడ వద్ద జేరారు
**బాబా ఎరింగింపు బ్రతుకు ఎన్నాళ్ళు**

దీనుడై అడుగగా దీవించి అనిరి
**నేను నీచావును నిలిపివేశాను**

**చింపివేసితి చీటి చింతించవలదు**
**ఇంపుగా జీవింతువికపైన నీవు**

**పందొందివందల పద్దెందిలోన**
**చెందు 'తాత్యా'మృతి చింత అందుకనె**

**విజయదశమినాడు విగతజీవుండు**
**నిజముగా అతడౌను నీవుదాచుమిది**

7.12

రామచంద్రుడు తాను లబ్ధిపొందినను
తమమిత్రుకై చింత తగిలియున్నాడు

బాబా అనినయట్టి భాద్రపదంబు
రాబందులావచ్చి రప్పించె భయము

పందొంందివందల పద్దెందిలోన
పదినెంది దినమున భాద్రపదమున

తాత్యాకు నాడియు తగ్గుచునుండె
నిత్యంబునాసాయినేస్మరియించె

సాయినాధునికిని జ్వరము తగిలెను
భయపడుచుండిరి భక్తులిద్దరును

7.13

విజయదశమినాడు వింతగా సాయి
నిజభక్తు మరణము నేర్పుగా తానె

తనభక్తునికి ప్రాణదానంబు చేసి
కొనినారు సాయియే కూడు మృత్యువుని

ఒకరి మరణమును ఒరులెవ్వరైన
చేకొనుటెరిగిరా సిద్ధమై వారు

సాయి తలంచిన సాధ్యమేదైన అన్ని
ఆయన భక్తుల ఆపదల్ బాపు

7.14

## కలలోనైనా సాయిని చూస్తే చాలు

కలలో 'దాసుగణుకు' కనిపించి సాయి
తెలిపిరి ఈరీతి తెలవారు వేళ

**కూలిపోయె మసీదు గొడవచేయుచును**
**తలనొప్పి అయ్యిరి తామువర్తకులు**

**సీమ వీడితి నేను చేరుకో షిర్డి**
**నామీద కప్పుము నానావిరులను**

పండరీపురమును వదలి రమ్మంచు
గుండె జారెడి జాబు కూడ చేరింది

7.15

చేరి శిష్యులతోడ షిరిది ఆతండు
విరులతో కప్పెను విభుని దేహమును

అన్నదానము చేసి ఆ సాయిపేర
కన్నీటితో సాయి 'కర్మంత' చేసె

'శ్యామా' జనని భ్రాత సజ్జనుండొకడు
'మామ లక్ష్మణజోషి' మనసాయిగొలుచు

అదెరోజు జోషికి అగుపించె సాయి
**ఇది విను లేచినీవిచటకురమ్ము**

**మరణించినానని భ్రమపడినారు**
**త్వరగ లెమ్మిచటకు తరలి రావయ్య**

7.16

**హారతిపూజలు అందించువారు**
**లేరు రోదించుచు లేక భోజనము**

ఉన్నారు రమ్మని యోగీశ్వరుండు
అన్నారు లేచేను ఆ 'జోషి' యంత

చేరెను సాయిని చివరకు చూపు
ఎరుగక రోదించె ఇట్లేల జరిగె

అయిననూ దుఃఖము నాతడు మ్రింగి
సాయి ఆజ్ఞను చేసె సవ్యంగ అపుడు

7.17

## సాయి ఎలా స్వర్గస్థులయ్యారు

దేహంబనిత్యము దేవునికైన
దేహంబు వీడక దీరదు, నిజము

మార్పులు చెందుచు మట్టిలో గలియు
మార్పుకై వగచుట మాయ కాకేమి

ఈశ్వరుండొక్కడే ఎరుగుమోరయ్య
శాశ్వతుండాతడు జనకుడందరికి

చావు పుట్టుకులకై చలియించరాదు
జీవికి తప్పవు చెప్పె నా 'గీత'

సాయినాధునిమాట జ్ఞప్తిని యుంచి
ఆయనన్ ధ్యానించి ఆ బాటగొనుడు

7.18

శ్రేష్టులు చేసెడి చెప్పెడి పనులె
ఇష్టమై చేతురు ఎల్ల మానవులు

అవతార పురుషులు అందుకే తాము
అవనిలో చేతురు ఆర్యుల పనులు

పరమాత్ముడయ్యును వాసుదేవుండు
జరిపె కర్మలనెల్ల శాస్త్రంపు విధిని

రప్పించుకొని 'వజే' 'రామ విజయము'
గొప్పగా చదువగా గురువు విన్నారు

నాల్గుమారులు దాని చదివెను అతడు
కల్గి జాలిని చాలు కడకు అన్నారు

7.19

ఆత్మానుసంధానులౌచు శ్రీసాయి
ఆత్మావలోకనమందు నున్నారు

ఆగదు కాలము అనిచెప్పినట్లె
వేగమే వచ్చింది విజయదశమియు

హారతి మధ్యాహ్నమందు ఇచ్చాక
**మీరు ఇండ్లకు పొండు మీపండగనిరి**

సాయి ఆజ్ఞను బట్టి చనిరి ఇండ్లకును
చేయునదేలేక చింతతో వారు

ఛీకొట్టినాగాని శిష్యుడెన్నడును
తాకూడు వీడడు తనగురుపు గని

7.20

ఆరీతి శ్యామాయి అతని మిత్రులతో
దరియుండి సాయిని తాము వీడకనె

బిక్కమొగాలతో వేచియున్నారు
అక్కడే తామెల్ల ఆశ వీడుచును

పిలిచి వద్దకు, తొంది విడిరూప్యములను
ఆ 'లక్ష్మి షిండేకు ఆయనిచ్చారు

**నాకీస్థలమ్మిక నచ్చుటలేదు**
**చేకొని నన్ 'బుట్టి' చేయించి నట్టి**

**మేడలో కొనిపొండు మేలునాకదియె**
మెడవాల్చిరటుచెప్పి మిత్రుని ఒడిలొ

7.21

'భాగోజి' పుణ్యమో పాపమోగాని
ఆ గురుడు ఒడిని అటు శ్వాస వీడె

గొంతులో తీర్ధము గూడదిగ దయె
అంతతో ప్రాణాలు అటుగాలి కలిసె

దరి 'నిమోన్ కరు' డొచ్చి తనచేయివణుక
గురుని గొంతున బోసె కొద్దిగా జలము

దరిజేరి శ్యామాయి, తనగొంతు ఎత్తి
అరిచె 'దేవా' అని అతిపెద్దగాను

ఆడించి తనతల 'ఆహా' అనంచు
ఇడి కేక ఆసాయి ఇలవీడినారు

7.22

భోజనంబులకును పోయినవారు
ప్రజలెల్ల వచ్చిరి పరుగులతోటి

రొమ్ములు పగులగ రోదించినారు
తమ్ము వీడిన సాయి దైవంబుకొరకు

పనికిమాలిన తమ్ము వదిలి ఈశ్వరుడు
కొనిపోయె గురునంచు గోల బెట్టారు

ఎవరెంత ఏడ్చినా ఏమి చేసినను
అవని వీడిన వారు 'అదెపోక రారు'

ఎవరికి తెలియదు ఈ పాతమాట
ఎవరైన ఏడ్వరా ఏకాలమందు

7.23

గీతలో చెప్పిన కృష్ణుని బోధ
ఏ తరమున గాని ఇచ్చు ను శాంతి

**జుట్టు జుట్టు పట్టుకున్న మూర్ఖులు**

జనకుడు తమ నొగ్గి స్వర్గస్థుడైన
గొనకొని పోరెడి కొడుకుల రీతి

హిందూ ముసల్మాను లిరుమతస్థులును
అందెపోరిరి పెద్ద ఆగడమయ్యె

ముస్లిము ఈసాయి మునుముందుగాను
ఇస్లాము రీతిలో ఇతని 'పంపెదము'

7.24

మసిజీదు బైటనే మట్టి బూడ్చెదము
'మసిజేతుమందరిన్' మాట కాదనిన

హిందువులతోయుండి హితుడౌచు కాచి
అందరి దేవుడై ఆరాధ్యుడయ్యె

పుట్టుక తెలియని పుణ్యాత్ముడితడు
ఎట్టివాడయిననూ ఇతడె మావేల్పు

జరుపుదుమితనికి సంస్కారములను
పోరుకైనను సరే 'పుట్టిముంచెదము'

'సిగపట్ల' కొచ్చిరి ఛీఛీ ఇదేమి
నగుబాటు అని చెప్పినారు విజ్ఞులును

7.25

సర్దిచెప్పిన, వారు సరెఅట్లె అనిరి
నిర్దయులందరు నీతివిన్నారు

'బుట్టి' నిలయమందు పూడ్చి గోరీని
కట్టారు అందరి కన్నులు చెమర

మురళీధరునికని ముందుగా 'బుట్టి'
సరియన్న స్థలమదే సాయిసమాధి

ఎట్టకేలకు అంతహితుని విగ్రహము
'బుట్టీ' భవనమున పూని యుంచారు

నేటికీ భక్తుల నేత్రంబులకును
సాటిరానీవిందు సాయివిగ్రహము

7.26

నాలుగు వేళల నయముగా చేరి
కొలుతురు హారతి కుదిరించి జనులు

హారతి వేళలో అందరూ తుదిని
గురుని 'సమాజ'ను కొనగపిల్చేరు

**భక్తులే గోపికలైతే బాబాయే శ్రీకృష్ణుడు**

భక్తి ప్రతీకలు బృంద గోపికలు
భక్తురాండ్రకు కాళ్ళు పట్టె కృష్ణుండు

వారికి తనమీద వలపులే భక్తి
మురిపించుటే స్వామి మొదటి కార్యంబు

7.27

కాళ్ళను బట్టెను కౌగలించేను
కళ్ళు కాయలు కాయ కనిపించకుండు

ఏమి చేసినగాని ఇతరుల కొరకె
స్వామి కోరేదేమి సఖ్యంబు దక్క

సాయినాధుడు కూడ సంయోగికాక
చేయూతనిచ్చెను చేరిభక్తులను

వారి కోర్కెలు దీర్చి వారిసేవించి
వారి సేవలు గొనెన్ వారి ప్రీతికిని

**'రండు మహాత్మా' విలక్షణంబుగను**
**రండు నేవేచి మీరాకకై యుంటి**

7.28

సాయిమాటలు దీన్కి సాక్ష్యంబు గావె
చేయరే ఇట్లున్న స్నేహంబు ఒరులు

స్నేహితుండెప్పుడూ చేయును మేలు
ఆహారమువలెనే అతిముఖ్యుడతడు

ఎడబాటు కలిగించు ఇసుమంత బాధ
విడిపోయినాగాని వెలయించు మదిని

కలయిక క్షణికము కాదు శాశ్వతము
తలపులే నిత్యము తనవారినిలుపు

గోపీ హృదయవాసి గోవిందుడెపుడు
ఆ పరమాత్ముడే అలరించు నరుల

7.29

భక్త హృదయవాసి బాబాయు అటులె
భక్తులన్ వీడడు బ్రతుకు వీడినను

ఎదలోన వసియించు ఎల్లవేళలను
ఎదుటకు చేరును హితులగాచుటకు

భాగవతులు వేడ బాధదీర్చేను
జగతినవతరించు జతకట్టు స్వామి

**నేకూర్చుంటా నువుదిగిపో**

'నానావలీ' కథ నరులకు బోధ
నొనరించు శాంతమే ఉత్తమ గుణము

7.30

ఆతడు ఉద్రేకి అరయడు మంచి
మతికొచ్చినది చేయు మన్ననేలేదు

సాయి తానొకనాడు చక్కగా బోధ
చేయుచుండిరి తనన్ చేరువారికిని

అందరి మధ్యలో ఆసీనులైరి
హుందగ రాజులా ఉన్నారు సాయి

ఉన్నతాసనముపై ఉన్న బాబాను
మన్నన లేకుండ మాట్లాడినాడు

**నాకేల ఈ 'నేల' నాకేమి కొదవ**
**నీకొక్కడికి ఏల నిండు ఆసనము**

7.31

**నీతులు చెబుతావు నేచూతునిపుడు**
**చేతల జూపుము చెప్పేది అంత**

అప్పటికప్పుడు ఆసనం వీడి
చెప్పిరి ఈరీతి శ్రీసాయిబాబ

**నేలపై కూర్చుందు నేనునీకిత్తు**
**చెలిమితో ఆసనం చింతేలనీకు**

ఆసనం బెక్కెను ఆతండు అట్లె
ఆ సాయి నేలపై ఆసీనులైరి

నివ్వెర బోయిన నిజభక్తులెల్ల
సవ్వడి సేయక సాయిని వినిరి

7.32

కొంతసేపయినాక కూర్చున్న 'నానా'
అంతలో దిగిపోయి అన్నాడు ఇట్లు

**నీఆసనము వద్దు నీవె చేకొనుము**
**నీ ఆన ద్వేషము నీపైన లేదు**

ఈ గాధ తెలుపును ఈనీతి మనకు
చేగొన్న కరుణయే చీల్చు ద్వేషమును

మంచిపెంచును మంచి మమతను పెంచు
ఎంచి ఘనునిజేయు ఇదియే నిజంబు

7.33

## సమాధి

మురళీధరునికని మొదటనుకొనిన
ఇరవునే సాయికి ఈదల్చినారు

బుధవారమొచ్చెను పూని భక్తులును
వీధుల ఉత్సవం వివరింప ఘనము

అన్నట్లు గొనిపోయిరా దేహమపుడు
ఎన్నడూ చూడని ఎరుగనిదట్లు

మానవ మాత్రులు మరణించు కోటి
కనుగొనగలమె ఈ ఘటనలెందైన

గడిచి ముప్పదియారు గంటలు అయిన
విడలేదు మృదువును విభుని దేహంబు

7.34

సాగుచున్నదినిద్ర సాయికన్నట్లు
చేగొని తొడిగిరి చిత్రంగ 'కఫని'

'బాల సాహెబు'గారు 'భాటే'యు అపుడు
కలిసి 'ఉపాసినీ' గారితో వారు

ఉత్తర క్రియలను యొనరించినారు
ఉత్తమ శాస్త్రాల ఉన్నతీరుననె

సాయి సమాధిలో శాంతినున్నారు
ఆయన జీవించు అందరి మదిని

తలపులో జీవించు ధన్యాత్ములకును
కలదేమృతెన్నడు కలనైన లేదు

7.35

సాయికి లేదయ్య చావు ఎన్నటికి
సాయిని మది నిల్ప సాక్షాత్కరించు

శ్రీరామచంద్రుడు శ్రీకృష్ణుడైన
వారి కాలంబున వసియించికూడ

నేడు భక్తులలోనె నిలిచియున్నారు
పుడమిలో నేటికీ పూజ్యులేవారు

సాయిని మరచినా స్వార్థంబు తోటి
సాయి ఎన్నటికైన జతవీడడయ్య

సాయి అనుభవము సమకూరెనాకు
సాయిపై నాఆన సత్యంబు చెబుదు

7.36

ఆ అనుభవమును ఆనాటి తలపు
నాఆన నిలిపెద నాలోనె నేను

నానమ్మకము నాది నాకేల ఒరుల
పని ఏమి ఆ సాయిబాబాయె సాక్షి

అయిననూ ఒకమాట ఆలోచనొకటి
చేయరే వినినేను చెప్పెడి మాట

కుడిచేతి వాటము కూడ జీవించి
పడిపోయి ఆచేయి పక్షవాతముతొ

ఎడమ చేతితొ దీనినిటు, వ్రాయగలడె
మిడిమిడి జ్ఞానము మేధయు మితమె

7.37

సాధ్యమే ద్విపదలో సాయిచరిత్ర
సాధ్యమే వ్రాయంగ సామాన్యునికిని

సాధ్యమే ముద్రించి చక్కగా 'పంచ'
సాధ్యమే కుంటుచు చనెడి బాపనికి

సాధ్యము సాధ్యము సాయిదీవెనచె
తధ్యము ఇవి అన్ని తప్పక జరుగు

**ఏడవ అధ్యాయము సమాప్తం**

**శ్రీసాయినాథార్పణమస్తు**
**ఓం నమో భగవతే సాయినాథాయ**

7.38

## ఆరతి

ఆరతి సాయిబాబా – సౌఖ్యదాతార జీవా –చరణర జాతలీ
ద్యావ దాసా విసావా। భక్త విసావా
జాళునియా ఆనంగ। స్వస్వరూపీ రాహే దంగ
ముముక్షు జనదావీ । నిజడోలా శ్రీరంగ ॥డోళా॥ ఆ॥
జయ మనీ జైసా భావ । తయాతైసా అనుభావ
దావిసీ దయాఘనా । విసీ తుఘీ హీ మావ ॥తుఘీ॥ఆ॥
తుమచే నామ ధ్యాతా । హరే సంస్కృతీ వ్యధా
అగాధ తవకరణీ । మార్గ దావిసీ అనాధా ॥దావి॥ఆ॥
కలియుగీ అవతార । సగుణ పరబ్రహ్మ సాచార
అవతీర్ణ 'ఝూలాసే । స్వామీ దత్తదిగంబర ॥దత్త॥ఆ॥
ఆఠా దివసా గురువారీ । భక్త కరీలి వారీ
ప్రభుపద పహావయా। భవభయోఽనివారీ ॥భయో॥ఆ॥
మాఘా నిజద్రవ్యదేవ। తవచరణరజ సేవా
మాగణే హేచి ఆతా। తుహ్మ దేవాధిదేవా ॥దేవా॥ఆ
ఇచ్ఛితా దీనచాతక । నిర్మలతోయ నిజసూఖ
పాజవే మాధవాయ। సంభాళ ఆపూళీభాక ॥ఆపూ॥ఆ॥

7.39

# శ్రీ సాయినాథుని ఏకాదశ సూత్రములు

1. శిరిడీ ప్రవేశమే సర్వ దుఃఖ పరిహారము.
2. ఆర్తులయిననేమి, నిరుపేదలైననేమి, ద్వారకా మాయి ప్రవేశమొనరించు నంతనే సుఖ సంపదలందగలరు.
3. ఈ భౌతికదేహానంతరము సైతము నేనప్రమత్తుడనే.
4. నా భక్తులకు రక్షణము నా సమాధి నుండియే వెలువడును.
5. సమాధినుండియే నేను సర్వ కార్యములు నిర్వహింతును.

7.40

6. సమాధినుండి నా మానుష శరీరము మాటలాడును.

7. నన్నాశ్రయించువారిని, నన్ను శరణుజొచ్చిన వారిని నిరంతరము రక్షించుటయే నా కర్తవ్యము.

8. నా యందెవరి దృష్టిగలదో, వారియందు నాయొక్క కటాక్షము గలదు.

9. మీ భారములను నాపై బడవేయుడు, నేను మోసెదను.

10. నా సహాయమును గాని, సలహానుగాని కోరినచో తత్క్షణమే యొసంగెదను.

11. నా భక్తుల గృహములయందు "లేమి" యను శబ్దము పొడసూపదు.

ఓం శాంతిః శాంతిః శాంతిః



# సాయిబాబా చాలీసా

**రచన : ముదిగొండ సుబ్బమ్మ**

**"పాహిరామ ప్రభో" అనే రామదాసు కీర్తన వలె పాడవచ్చు**

1. సాయినాథ ప్రభో సాయినాథప్రభో
సాయి శిరిడివాస సాయినాథ ప్రభో ॥సాయి॥
2. శరణన్న వారిని కరుణింతువనివింటి
నన్ను కాపాడుమా శిరిడివాస ప్రభో ॥సాయి॥
3. ముడుపులను ఇత్తుమో ఓ సాయినాధా
ఇడుములను బాపుమో శిరిడినాథ ప్రభో ॥సాయి॥
4. గండాలు బాపేటి సాయినాథ ప్రభో
మా రక్షకుడ వీవయ్య శిరిడినాథా ప్రభో ॥సాయి॥
5. ఎందరో భక్తులు నీకు గలరుగాని
మాకునీవొక్కడివె శిరిడినాథ ప్రభో ॥సాయి॥
6. నువు ఊరకున్నను మరియెవరొ దెల్పుమా
నీవె మాప్రాపనుచు, నమ్ముకుంటిమి ప్రభు ॥సాయి॥



7. బరువు బాధ్యతలని, తలవొద్దు ఓ సాయి
నీవారమనిదలచి,చేదుకో ఓ ప్రభు ॥సాయి॥
8. ఈ నరక కూపములో, నేనిల్వలేనయా
చేయూతమాకిచ్చి, చేర్చుకో ఓ ప్రభు ॥సాయి॥
9. లేములను తొలగించి సిరులనూ గల్పించు
కల్పవృక్షమువలెన్ ఆదుకొమ్మోప్రభు ॥సాయి॥
10. వింతలను జూపుమో ఓ శిరిడినాథ ప్రభో
మా చింతలను బాపుమో సాయినాథా ॥సాయి॥
11. నిను నమ్మితేచాలు భవ బంధములు దొలుగు
కరతలామలకమై ముక్తి కల్గున్ ప్రభు ॥సాయి॥
12. నీ మహిమ యెరుగని మానవాధములెల్ల
నరక కూపమునందు పడుదురు ఓప్రభు ॥సాయి॥
13. భక్త వత్సలుడని బిరుదుగలదు నీకు
అది నిజము సేయుమో శిరిడినాథ ప్రభు॥సాయి॥



14. మా అండ నీవని నీదండ జేరితిమి
మమ్ము వదలకుమయ్య శిరిడినాథా ప్రభో ॥సాయి॥
15. ఇష్టములు దీర్చుమో ఓ సాయి నాథా
మా కష్టములు బాపుమో శిరిడినాథ ప్రభో॥సాయి॥
16. దీన చింతామణీ శిరిడినాథ ప్రభో
ఆర్త రక్షామణీ శిరిడినాథ ప్రభో ॥సాయి॥
17. దీనులపాలిటి కామధేనువు నీవు
భీరుల పాలిటి కన్నతండ్రివి ప్రభో ॥సాయి॥
18. నీ భక్తులము మేము ఓ సాయినాథా
నీ పాదముల బడితిమి శిరిడినాథ ప్రభో ॥సాయి॥
19. సాయి సాయి యనుచు మొరపెట్టుచుంటిమి
మామొరలు వినపడవ శిరిడినాథ ప్రభో ॥సాయి॥
20. దీన జనులము మేము ఓ సాయినాథా
నీవె దిక్కువుమాకు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
21 ఆర్తులము మేమయ్య ఓ శిరిడి నాథా
నీవారమేనయ్య శిరిడినాథ ప్రభో ॥సాయి॥

22. నీదరికి జేరితిమి ఓ సాయినాథా
మమ్ము వదలకుమయ్య శిరిడినాథ ప్రభో ॥సాయి॥
23. భోగ భాగ్యములేవి మేమడుగలేదయా ముక్తి
మార్గముదెల్పు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
24. సంసార సంద్రాన మునిగి తేలుదుమయ్య
మము వొడ్డుయెక్కించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
25. సంసార సర్పమూ మము కాటువేసెను ఆ
విషము హరియించి మమ్ము బ్రతికించుమో ప్రభు ॥సాయి॥
26. సంసార సర్పము మము మ్రింగుచున్నది
రక్షించు రక్షించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
27. సంసారమను ఊబి జిక్కుకుంటిమి సాయి
మము వెలికి రప్పించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥

7.45

28. అజ్ఞానమును బాపి సుజ్ఞానులను జేసి
మము ముక్తులనుజేయి శిరిడినాథ ప్రభో॥సాయి॥
29. అజ్ఞానమను త్రాడు మము కట్టివేసెను
ఆ ముడిని విడిపించు శిరిడినాథ ప్రభో ॥సాయి॥
30. నీ బోధ వినిమేము ధన్యులమైతిమి
మా భాగ్యమును చెప్పలేము సాయి ప్రభో॥సాయి॥
31. జ్ఞాన మొసగుదువని నీదరికి జేరితిమి
మమ్ము కరుణించుమో శిరిడినాథ ప్రభో ॥సాయి॥
32. మంత్ర తంత్రములేల ఓ సాయి నాథా
తీర్థ యాత్రలుయేల శిరిడినాథ ప్రభో ॥సాయి॥
33. వేద వేద్యుడవని ఎల్లరము నమ్మితిమి
నీనామ జపములే చేయుచుంటిమి ప్రభు ॥సాయి॥
34. నీ నామజపములే చాలును ఓసాయి
ముక్తికి మార్గమౌ శిరిదినాధా ప్రభో ॥సాయి॥

7.46

35. తల్లి దండ్రివినీవె ఓ సాయినాథా
గురువు దైవమునీవె శిరిడినాథ ప్రభో ॥సాయి॥
36. మా సర్వమూ నీవె ఓ సాయినాథా
వేరుగతిలేదయా శిరిడినాథ ప్రభో ॥సాయి॥
37. అద్వైత మార్గంబు అందించుమో సాయి
మరుజన్మ లేకుండ జేయి సాయి ప్రభో ॥సాయి॥
38. ఆ దత్త దేవుడే ఈ శిరిడినాధుడను
భక్తులను కాపాడుమయ్య సాయి ప్రభో ॥సాయి॥
39. సాయినాధుని మీద పాటనే వ్రాసితిని
భక్తితో పాడరె శ్రద్ధతో వినరె ॥సాయి॥
40. సాయి నాధుడు యిచ్చుసిరిసంపదలను,
కైవల్యపదమిచ్చి కాపాడు నిజము ॥సాయి॥

7.47

## సాయి మానసిక పూజ

ధ్యానంబు నేజేతు ఓ సాయినాధా
ఆ వాహనము జేతు ఓ శిరిడి నాధా
ఆసనం నేనిత్తు ఓ సాయినాధా
అర్ఘ్యంబునేయిత్తు ఓ శిరిడి నాధా
పాద్యంబు నేయిత్తు ఓ సాయినాధా
ఆచమనమేయిత్తు ఓసాయినాధా
వస్త్రంబు లేదెత్తు ఓ శిరిడి నాధా
పుష్పంబునీకిత్తు ఓ సాయినాధా
ధూపంబునేయిత్తు ఓ శిరిడి నాధా
దీపంబు వెలిగింతు ఓ సాయినాధా
ఆచమనంబే యిత్తు ఓ శిరిడినాధా
నైవేద్యమును బెడుదు ఓ సాయినాధా
నే ప్రదక్షిణజేతు ఓ సాయినాధా
దండంబునేజేతు ఓ శిరిడి నాధా
నీ పూజ జేసితిని ఓ సాయినాధా

⚘ ⚘ ⚘

7.48